విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 23 డిసెంబర్ 2024 పేజీలు :5 వెల : 5.00


## పునాదుల్లోకెళ్లి రైతుల సమస్యలను పరిష్కరించాలి




**మన వార్త** పునాదుల్లోకి వెళ్లి రైతు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని సీపీఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు కోరారు. సాగు చేసే రైతులందరికీ రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలనీ, కనీసం 15 ఎకరాల వరకు అమలును పరిశీలించాలని ప్రభుత్వానికి సూచించారు. పోడు, అసైన్డ్, అటవీ, దేవాదాయ ఇలా సాగుచేసే ప్రతి రైతునూ పరిగణలోకి తీసుకోవాలని కోరారు. కౌలు రైతులకు భరోసా కల్పించాలని విన్నవించారు. గత ప్రభుత్వం మాదిరిగా కొండలు, గుట్టలు, వెంచర్లు, వ్యవసాయేతర భూములకు అమలు చేయవద్దని సూచించారు. 45 లక్షల ఎకరాలకు సంబంధించి వ్యవసాయంతో సంబంధం లేని వారు రైతుబంధు నిధుల పొందడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల లెక్కలను తీయాలని సూచించారు. కొత్తగూడెంలో పంట దెబ్బతిన్న రైతులకు ఇప్పటి వరకు పంట బీమా అందినట్టు తాను వినలేదన్నారు. పంట బీమాతో పాటు కరువు బీమాను కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్ఎస్స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులకు గిట్టుబాటు అయ్యేలా మద్దతు ధరలు ఉండేలా చూడాలని కోరారు. వ్యవసాయ రంగంలో జపాన్లో 90 శాతం, అమెరికాలో 80 శాతం, కొలంబియాలో 61 శాతం, యూరప్లో 48 శాతం, చైనా 31 శాతం, పాకిస్తాన్ 26 శాతం సబ్సిడీలు ఇస్తుంటే మన పాలకులు మాత్రం 3 శాతమే ఇస్తున్న విషయాన్ని వివరించారు. రైతులకు ఇన్పుట్ సబ్సిడీలను మరింత పెంచాలని కోరారు. వ్యవసాయానికి సంబంధించిన చట్టాలన్నీ కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం ఫలితంగా రైతు భరోసా, రైతుబీమా లాంటి ఎన్ని పథకాలు తీసుకొచ్చినా అన్నదాతల ఆత్మహత్యలు ఆగడం లేదని వాపోయారు. దేశ వ్యాప్తంగా 30 ఏండ్లలో మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యతో మరణించారని, ఇందులో ఏపీలో 25వేల మంది, తెలంగాణలో 30వేల మంది మరణించారని తెలిపారు. తెలంగాణ వచ్చాక పదేండ్లలో ఏడు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగించే పనిలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉందని విమర్శించారు. రైతులకు నష్టం చేకూర్చే మూడు భయానకమైన చట్టాలను కేంద్రం తీసుకొచ్చిందన్నారు. వాటి వెనుక వేల ఎకరాల భూములను, మార్కెట్లను కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర ఉందన్నారు. దీంతో రైతులు పండించిన పంటలకు అదానీ,అంబానీలు ధరలను నిర్ణయించే పరిస్థితి రాబోతుందని హెచ్చరించారు. నిత్యావసర ధరల చట్టాన్ని రద్దు చేసేందుకు చట్టం తీసుకొస్తుందన్నారు. విద్యుత్ కూడా కేంద్రం పరిధిలోకి వెళ్లిన నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తితో పటు ధరలను కేంద్రమే నిర్ణయించే అవకాశాలు ఉంటాయన్నారు. పంజాబ్, హర్యానా, యూపీ, తదితర రాష్ట్రాల రైతులు కేంద్రం తీరును నిరసిస్తూ ఢిల్లీలో వేలాది మంది రైతులు దేశంలో వ్యవసాయ రంగాన్ని బతికించుకునేందుకు పోరాటం చేస్తున్నారని చెప్పారు.

## అల్లు అర్జున్ ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తత..



**మన వార్త** అల్లు అర్జున్ ఇంటి దగ్గర టెన్షన్ వాతావరణం నెలకుంది. ఆయన నివాసం ముందు ఓయూ జేఏసీ నిరసనకు దిగింది. ఇంట్లోకి వెళ్లి పూలకుండీలు పగలగొట్టారు నిరసనకారులు.కాంపౌండ్ వాల్ ఎక్కి అల్లు అర్జున్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రేవతి మరణానికి అల్లు అర్జున్ కారణమంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. జేఏసీ నేతలను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ క్రమంలో కాంపౌండ్ వాల్ ఎక్కి అల్లు అర్జున్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు స్టూడెంట్స్. పుష్ప2 ప్రిమియర్ రోజు జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన రేవతి కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అల్లు అర్జున్ సెక్యూరిటీ, నిరసనకారుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకుంది. ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసులు అక్కడికి చేరుకుని.. నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఆందోళనలతో అల్లు అర్జున్ ఇంటి దగ్గర భద్రత పెంచారు పోలీసులు.సంధ్య థియేటర్ ఘటనపై మాటల యుద్ధం కొనసాగుతుండగా.. ఫ్యాన్స్‌కు కీలక సూచనలు చేశారు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. ఫ్యాన్స్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఎవరినీ కించపరిచేలా పోస్టులు పెట్టకూడదని సూచించారు. కొన్ని రోజులుగా ఫ్యాన్స్ ముసుగులో ఫేక్ ప్రొఫైల్స్‌తో పోస్టులు పెడుతున్నారని.. అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. నెగెటివ్ పోస్టులు పెట్టేవారికి దూరంగా ఉండాలని ఫ్యాన్స్‌కు సూచించారు అల్లు అర్జున్.

## శ్రీతేజ్‌ను పరామర్శించిన
## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్





**మన వార్త** పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్ర గాయాలపాలైన సంగతి తెలిసిందే.ప్రస్తుతం సదరు బాలుడు కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆ బాలుడిని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదివారం (డిసెంబర్ 22) పరామర్శించారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడిన బండి సంజయ్.. తొక్కిసలాటలో మహిళ చనిపోవడం బాధాకరవిషయమని అన్నారు. గాయపడిన శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. యావత్ తెలంగాణ సమాజం అదే కోరుకుంటున్నట్లు తెలిపారు. బాలుడు కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారని వెల్లడించారు. రాజకీయాలు మాట్లాడేందుకు ఇది సమయం కాదన్నారు. టీవీలో బాలుడి చికిత్స పొందుతున్న దృశ్యాలు చూసి తన మనసు చలించినట్లు బండి సంజయ్ అన్నారు.

## ఆన్‌లైన్‌లో అప్పు ఇచ్చేవారికి 10 ఏళ్ల వరకూ జైలు శిక్ష..



**మన వార్త** లోన్ యాప్‌లు, వడ్డీ వ్యాపారులకు షాక్ ఇచ్చింది కేంద్రం. ఆన్‌లైన్‌లో అప్పు ఇచ్చేవారికి 10 ఏళ్ల వరకూ జైలు శిక్ష విధిస్తామని తెలిపింది. లోన్ యాప్‌ల వేధింపుల కారణంగా ఎంతోమంది ఆత్మహత్య చేసుకుంటున్న నేపథ్యంలో వాటిని కట్టడి చేసేందుకు కొత్త చట్టాన్ని తీసుకురానుంది కేంద్రం.చట్టబద్ధమైన సంస్థ ద్వారా కాకుండా, భౌతికంగా లేదా ఆన్‌లైన్‌లో అప్పు ఇచ్చేవారికి 10 ఏళ్ల వరకూ జైలు శిక్ష, రూ.కోటి జరిమానా విధించేలా ముసాయిదాను రూపొందించింది సర్కారు. ఇది అమలైతే బంధువులకు ఇచ్చే రుణాలు మినహా వడ్డీ వ్యాపారులు, లోన్ యాప్‌లు అప్పులు ఇవ్వడం ఇక కుదరనట్టే.

## ప్రజలు వెంటపడి మరీ ధరణిని సాధించుకుంటరు




**మన వార్త** రాష్ట్రంలో ధరణి వచ్చాకే భూముల మోసాలు తగ్గాయని, ఈ పథకం తెలంగాణ రైతులకు రక్షణ కవచంగా నిలిచిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతిని తెచ్చి ఆటలాడుతోందని మండిపడ్డారు. మండలిలో భూ భారతి బిల్లుపై ఆమె మాట్లాడుతూ.. ప్రజలు వెంటబడి మరీ ధరణిని తిరిగి సాధించుకుంటారన్నారు. భూభారతి ఒక తిరోగమన చర్య అని అన్నారు. భూ భారతి చట్టం భూహారతి అయ్యేటట్లు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. భూ మాత పోర్టల్.. భూ మేతకే దారి తీస్తుందని చెప్పారు.బీఆర్ఎస్ అంటే భూ రక్షణ సమితి అని రైతులు, ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. ధరణిలో కుట్ర కోణం ఉందని ప్రభుత్వం చెప్పడం దారుణమన్నారు. తెలంగాణలో 2.8 కోట్ల ఎకరాల భూమి ఉండగా, అందులో 1.5 కోట్ల ఎకరాలు సాగు భూమి ఉందని 17.8 లక్షల ఎకరాలు మాత్రమే వివాదాల్లో ఉందని తెలిపారు. రైతులకు భూ భద్రతను కల్పించిన వ్యక్తి కేసీఆర్ అని చెప్పారు. ధరణి కన్నా ముందు చార్మినార్‌ను కూడా రిజిస్ట్రేషన్ చేసే పరిస్థితి ఉండేదని, ధరణితో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను కాపాడిందన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## బౌన్సర్లు, ప్రైవేటు బాడీ గార్డ్స్ పరిమితులపై
## తెలంగాణ పోలీస్ హెచ్చరిక




బౌన్సర్లు, ప్రవేటు బాడీ గార్డ్స్‌కైనా పరిమితులు ఉంటాయని తెలంగాణ పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణ పోలీస్ శాఖ తన ఎక్స్ ఖాతా ద్వారా బౌన్సర్లు, ప్రైవేట్ బాడీ గార్డులపై ఆసక్తికర పోస్ట్ చేసింది.బౌన్సర్లు, ప్రైవేట్ బాడీ గార్డులు , వీరిని సమకూర్చే సంస్థలు ప్రభుత్వ, పోలీస్ నిబంధనలకు లోబడి చట్టానికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించింది.బౌన్సర్లు, ప్రైవేట్ బాడీ గార్డ్స్ పేరుతో చట్టానికి వ్యతిరేకంగా ఎవరిపైనైనా దాడులు, బెదిరింపులు చేస్తే క్రిమినల్ కేసులతో జైలు ఊచలు లెక్కించక తప్పదని హెచ్చరించింది. పరిమితులు అతిక్రమిస్తే కేసులు వెంటాడుతాయని తెలంగాణ పోలీస్ ట్వీట్ చేసింది.

### మంచిమాట



"కాలి కింద ఉంది కదా అని.. ధూళిని చులకనగా చూడకు.. 'కళ్లలో' పడినప్పుడే తెలుస్తుంది.. దాని సత్తా ఏంటో...!"

- స్వామి వివేకానంద

# మైనార్టీ గురుకులంలో విద్యార్థిని మృతి



**జహీరాబాద్, డిసెంబర్ 22 (మన వార్తా):** మైనార్టీ బాలికల గురుకులంలో విద్యార్థిని మృతితో పాఠశాల ప్రాంతంలో విషాదం నెలకొంది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిది బూచనెల్లి శివారులో ఉన్న మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సాధిహా మెహరీన్(14) అనే బాలిక శనివారం రాత్రి భోజనం అనంతరం రూముకు వెలుతున్న తరుణంలో రేలింగ్ పై నుండి జారీ పడి తీవ్ర గాయాలపాలయ్యింది. గురుకుల పాఠశాల సిబ్బంది గాయాల పాలైన విద్యార్థిని ని జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స మాత్రం అందించిన స్థానిక ఆసుపత్రి వైద్యుల సూచన మేరకు, విద్యార్థినినీ గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీలో చికిత్స పొందుతూ తీవ్రంగా గాయపడ్డ సాదిహా ఆరోగ్య పరిస్తితి విషమించి మరణించింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**జహీరాబాద్, డిసెంబర్ 22 (మాన వార్తా):** పేకాట ఆడుతున్న 5 గురిని అదుపులోకి తీసుకున్నట్లు రఘురానంఘం పోలీసులు ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిది బిడెకన్న గ్రామంలో పేకాట ఆడుతున్న సమాచారం తో పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. పేకాట ఆడుతున్న జూదరుల వద్ద నుండి 3 వేల 170 రూపాయల నగదు, వారి వద్ద ఉన్న మొబైల్ ఫోన్ లను స్వాదీనం చేసుక్కున్నట్లు తెలిపారు.

# అమెరికాలో అనుమానాస్పద స్థితిలో తెలుగు విద్యార్థి మృతి



**-కుటుంబ సభ్యులను పరామర్శించిన వొడితల ప్రణవ్...**

**కమలాపూర్ డిసెంబర్ 22 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**

కమలాపూర్ మండల పరిధిలోని మాదన్నపేట గ్రామానికి చెందిన బండి రాజయ్య కుమారుడు బండి వంశీ గత సంవత్సరం అమెరికాలో ఎమ్మెస్ చదివేందుకు కాంకోర్డియా సెయింట్పాల్వి విశ్వవిద్యాలయం లో చేరాడు అయితే అమెరికా వెళ్ళిన వంశీ శనివారం రాత్రి తాను ఉంటున్న అపార్ట్మెంట్ కింద సెల్లార్లో కారు లొ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు ఈ విషయం ఆదివారం వారి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు ఈ విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ వంశీ కుటుంబ సభ్యులను కలిసి ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఉపయోగ పడుతనని మరియు మృతదేహన్ని తొందరగా రప్పించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని కుటుంబానికి భరోసా కల్పించారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భీమా నగదు అందజేత...



**శంకరపట్నం:డిసెంబర్ 22(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర పురుషుల పొదుపు సంఘం సభ్యుడు గార్గేయ అనిల్ అనారోగ్యంతో ఇటీవల మరణించగా నామిని అయిన అతని తల్లి సుశీలకు ఆదివారం తాడికల్ గ్రామంలోని సంఘ కార్యాలయంలో రూ. 60 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నరహరి రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కార్యవర్గ సభ్యులు ఉప్పరి సంపత్,ఆడెపు ఎల్లయ్య,చామంతుల కుమార స్వామి,పూదరి మొగిలయ్య, చంద్రమౌళి,ఆరెపెల్లి ఓదెలు, కొత్త ఆనంద రెడ్డి,పాంద్రాల శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు పోలు రమేష్, ఎండీ రఫీ, గణకులు కొరిమి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




**జహీరాబాద్, డిసెంబర్ 22 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం మెథడిస్ట్ టౌన్ చర్చ్ లో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. రెవరెండ్ ఇజ్రాయేల్ పాస్టర్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం కమిటీ చైర్మన్ బాయికట్ల సామెల్ అధ్యక్షతన ప్రీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. వేడుకల్లో భాగంగా నిర్వహించిన క్రిస్మస్ కొరోయో గ్రఫీ, క్రిస్మస్ స్కిట్, చిన్న పిల్లల నృత్యాలు, క్రిస్మస్ గీతాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. పాస్టర్ రెవరెండ్ ఇజ్రాయేల్ క్రిస్మస్ సందేశం అందించి శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ కోరియోగ్రఫీ ( క్రిస్మస్ స్కిట్) ను పాస్టరేట్ కమిటీ సభ్యులు సంఘ పెద్దలు చేయడం, జెస్సి, క్యాండీ చేసిన క్లాసికల్ డాన్స్ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. క్యాండిల్ లైటింగ్, క్రిస్మస్ కేక్ కటింగ్ ద్వారా పరస్పరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఇజ్రాయిల్, మెథడిస్ట్ సంఘ జిల్లా కార్యదర్శి వై రవికుమార్, టౌన్ చర్చ్ కార్యదర్శి కే రవికుమార్, ప్రోగ్రాం కమిటీ ఛైర్మెన్ బాయికట్ల సామెల్, స్వామీదాస్, దయానంద్, నథనియల్, శ్యామ్ సుందర్, శ్యామ్ రావు, రతన్ రాజ్, అనిల్ కుమార్, సునీల్ విజయ్, నరేందర్, వై సునీల్, డబ్ల్యూసిఎస్ అధ్యక్షులు సరళ అనీల్ కుమార్, విద్యావతి, న్యాన్సీ నీరజ, ప్రేమ్ కుమార్, డ్యాని, సుందర్ రాజ్, జయరాజ్, జర్నలిస్ట్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పుష్ప సినిమా తొక్కిసలాటలో చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించకపోవడం దుర్మార్గం



**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...**

**హనుమకొండ జిల్లా డిసెంబర్ 22(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. పుష్ప సినిమా చూస్తూ మూవీ థియేటర్లో చనిపోయిన బాధిత కుటుంబానికి ఇంతవరకు పరామర్శించకపోవడం దుర్మార్గం సినిమా చూడటానికి వెళ్ళిన కుటుంబంలో మహిళా చనిపోతే ఇప్పటి వరకు హీరో కాని నిర్మాత కాని వారిని ఇంతవరకు పరమర్శించక పోవడం దుర్మార్గం. కనీసం హాస్పటల్లో ఉన్న ఆ బాలుడీ దగ్గరరికి కూడా వెళ్ళలేదు బాధితులను వెళ్లి కలవకపోయినా కూడా కనీస కనీసం కూడా నష్టపరిహారం కూడా చెల్లించలేదు మానవత్మం లేని ఇలాంటి వాళ్ళను అరెస్ట్ చేస్తే నీచంగా ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారు. ఒక్క పూట జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి సినీ ప్రముఖులంత క్యు కడుతున్నారు క్యూ కట్టిన సిని ప్రముఖుల్లో ఒక్కరైన ఆ కుటుంబాన్ని పరామర్శించలేదు. పుష్ప సినిమాలో చనిపోయిన బాధిత కుటుంబానికి ఇంతవరకు పరామర్శించకపోవడం దుర్మార్గం బాధితులను వెళ్లి కలవకపోయినా కూడా కనీస కనీసం కూడా నష్టపరిహారం కూడా చెల్లించలేదు అల్లు అర్జున్ వ్యవహార శైలి చూస్తే సిగ్గేస్తుంది ప్రాణాలు పోయినా పశ్చాత్తాపం లేకుండా మాట్లాడుతున్నాడు నీ స్థాయి తగ్గించాల్సిన అవసరం మాకు లేదు మనిషి ప్రాణం పోయినా లెక్కలేదా ఊర్లో పెళ్లికి కుక్కల హడావుడి అన్నట్టు ప్రతిపక్షాలు మాట్లాడుతున్నారు. బిజెపి అడ్డగోలుగా జీఎస్టీ పెంచుతుంది దానిపైన కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడకపోవడం సిగ్గుచేటు బిజెపి నాయకులకు జీఎస్టీ మీద సోయి లేదు 100 రూపాయల పాప్కాన్ మీద జిఎస్టి 50 రూపాయలు పోతే సామాన్యుల వరకు ఏ విధంగా ఉంటుంది గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన పథకాలు క్షేత్రస్థాయిలో వెళ్లలేదు కేవలం డబ్బు సంపాదించుకోవడానికి ఫామ్ హౌస్ లో ఏర్పాటు చేసుకోవడానికి పది సంవత్సరాల కాలం సరిపోయింది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రతి పేదవాడికి అందుతుంది బిఆరెస్ నాయకులను భగవంతుడు కూడా కాపాడలేరు. అసెంబ్లీ లో మాట్లాడమంటే రోజుకో వేషం వేస్తూ పబ్బం గడిపారు మీ అబద్ధాలు ప్రజలు నమ్మరు. మీరు చరిత్ర హీనులిగా మిగిలిపోతారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాం అసలు సినిమా అప్పుడు చూపిస్తాం పాప్ కార్న్ పై జీఎస్టీ పెంచిన కేంద్ర ప్రభుత్వం గురించి బీజేపీ నేతలు మాట్లాడాలి రేవంత్ రెడ్డి మా రియల్ హీరో రాబోయే రోజుల్లో అసలు సినిమా చూపిస్తాం. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మిర్జా అజీజ్జుల్లా బేగ్, కూర వెంకట్,బొమ్మతి విక్రం, డాక్టర్ పులి అనిల్ కుమార్, మాజీ కార్పొరేటర్ పుప్పాల ప్రభాకర్, సురేందర్, మొహమ్మద్ సమాద్, బాబా భాయి, నల్ల సత్యనారాయణ, ఇనుగుల రాంప్రసాద్, యూసఫ్, గౌస్, గాండ్ల స్రవంతి, కోడిపాక గణేష్, బి. శ్రీధర్ యాదవ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ కు పెద్ద పీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కోటకు3500 కోట్లు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డి



**డిసెంబర్ 22 మన వార్త ప్రతినిధి**

**-తెలంగాణ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి..**

కల్వకుర్తి పట్టణంలోతెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ కు పెద్ద పీట వేసిందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి అన్నారు. కల్వకుర్తిలో నిర్వహించిన తెలంగాణ టెన్త్ స్పోర్ట్స్ క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ క్రీడా పోటీలను నిర్వహించారు. మొత్తం 1100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జితేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం స్పోర్ట్స్ కోటాకు సంవత్సరానికి 50 కోట్లు మాత్రమే కేటాయించింది. అవి కేవలం జీతభత్యాల కే సరిపోయేవి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ పట్ల ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ సంవత్సరానికి స్పోర్ట్స్ కోటాకు 370 కోట్లు కేటాయించారు. రేవంత్ రెడ్డి కల్వకుర్తి ప్రాంతం చెందిన వ్యక్తిగా స్వయంగా స్పోర్ట్స్ పర్సన్ గా క్రీడలపై ప్రత్యేకమైన అవగాహన ఉన్నదని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు స్పోర్ట్స్ కోటాకు కేటాయించేందుకు హామీ ఇచ్చారని తెలిపారు. కల్వకుర్తి పట్టణం హైదరాబాద్కు సమీపంలో ఉన్నందున కల్వకుర్తి సమీపంలో ఒక స్టేడియం నిర్మించేందుకు సీఎం ప్రతిపాదించారని అన్నారు. ఇక్కడ నేషనల్ గేమ్స్ కూడా నిర్వహించేందుకు స్టేడియాన్ని తయారు చేస్తామని అన్నారు. స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఇటీవల ఆస్ట్రేలియాలోని క్వీన్స్ ల్యాండ్ స్టేడియాన్ని సందర్శించామని, అక్కడ ఒక పెద్ద స్పోర్ట్స్ యూనివర్సిటీ ని పరిశీలించి వారితో టైప్ చేసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ విధంగా తెలంగాణను నేషనల్ ఇంటర్నేషనల్ గేమ్స్ లో మన క్రీడా కారులను తయారు చేద్దామని అన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మనీలా సంజీవ్ యాదవ్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సెక్రటరీ స్వాములు, ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. 22 కే ఎల్ కే వై01. క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ జితేందర్ రెడ్డి.

# లక్ష్మి చెన్నకేశవస్వామి వారి దేవాలయఅభివృద్ధికై1,00,000/(లక్ష) విరాళం



**డిసెంబర్ 22 మన వార్త ప్రతినిధి**

**-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ %డ% టి.ఏ. ఎస్.కె. సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి..**

కల్వకుర్తి మండలంముకురాల గ్రామంలోపర్యటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్- చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయాన్ని సందర్శించిన రాఘవేందర్ రెడ్డి గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకుదేవాలయనిర్మాణానికి తన వంతు సహకారంగామొదటగా 100(వంద)బస్తాల సిమెంట్ అందించటంతో పాటు రూ. 1,00,000/-(లక్ష) చెక్ ని దేవాలయ అభివృద్ధి కొరకై కమిటీ సభ్యులకు గ్రామస్తుల సమక్షంలో అందజేయడం జరిగింది. దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించడంతో పాటు,నియోజకవర్గంలోని పేద ప్రజల అభ్యున్నతికై ఐక్యత ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు ఇంకా పెద్ద ఎత్తున కొనసాగిస్తామని తెలియజేశారు. దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూఇచ్చిన హామీమేరకుమాకుఅడిగినవెంటనేసహాయసహకారాలు అందిస్తున్న సుంకిరెడ్డి. కిఎల్లవేళలారుణపడిఉంటామని,చెన్నకేశవస్వామి ఆశీస్సులు వారిపై ఎల్లపుడు ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈకార్యక్రమంలోగ్రామ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బీన బాలరాజుతో పాటు దేవాలయ కమిటీసభ్యులుశ్రీను,శరత్,కురుమయ్య,సైదులు,వెంకటయ్య,లాలయ్య,నరసింహులతో పాటు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికలవిద్యాలయం కు రోడ్డు వేయండి విన్నవిస్తున్న విద్యార్థి తల్లిదండ్రులు



**హసన్ పర్తి డిసెంబర్ 22(మనవార్తప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** హసన్ పర్తి మండలంలోని భీమారం కస్తూర్బా బాలికల వసతిగృహం కు వేళ్ళు రోడ్డు గుంతల మాయంగా మారింది మరమ్మత్తులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నాము అని విద్యార్థిని తల్లిదండ్రులు వాపోతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ పాఠశాలకు సంబంధించి రోడ్డు లేక వర్షాకాలం వచ్చిందంటే చెరువును తలపిస్తుంది పోవడానికి వీలు లేకుండా చాలా ఎదుర్కోవాల్సి వస్తుంది కాబట్టి బాలికల విద్యార్థులతో పాటు టీచర్లు కూడా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మధ్యనే వర్షాకాలానికి ముందే ఈ రోడ్డు వేసినట్లయితే టీచర్లతో పాటు విద్యార్థినిల తల్లిదండ్రులు అయిన మాకు ఈ రోడ్డు ద్వారా పోవడానికి విసులుబాటు కల్పించాలని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం చదువుతున్న తల్లిదండ్రులు ఉన్నత అధికారులకు వెంటనే ఈ సమస్యను పరిష్కరించాల్సిందిగా తెలియజేస్తున్నాం.

## రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ హిమబిందు పై అభిమానం చాటుకున్న మధ్యతరగతి వికలాంగుడు ఓదెల నరేష్



**వేములవాడ డిసెంబర్ 22 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ బతుకు దెరువు కొరకు వేములవాడలో ఒక అద్ద ఇంట్లో 10 సంవత్సరాలనుండి నివాసిస్తున్నాడు. ఆదివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామన్న హిమబిందు మీద ప్రేమాభిమానంతో వేములవాడ రాజా రాజేశ్వర స్వామి మెట్లపై ఉన్న వృద్ధులకు వికలాంగులకు మతిస్థిమితం లేని వాళ్లకు తన వంతుగా అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఇలా పంపిణీ ప్రతి పెళ్లి రోజు ప్రతి పుట్టినరోజు సందర్భంగా వికలాంగుడు ఓదెల నరేష్ గొప్ప మనసుతో అరటిపండ్ల పంపిణీ చేస్తున్నాడు ఆదివారం కూడా వారి మీద ప్రేమ అభిమానంతో అరటిపండ్ల పంపిణీ చేశారు. రామన్న అంటే నేనున్నా నరేష్ అని మనో ధైర్యాన్ని వికలాంగుడి నరేష్కు ఇస్తూ ఏ ఆపద వచ్చిన ఏ సంపద వచ్చిన మీ కుటుంబానికి నేను ఉన్నానని ఇచ్చిన ప్రతాప రామన్న వారి పెళ్లి రోజు సందర్భంగా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేములవాడ రాజన్న ను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాడు మధ్యతరగతి వికలాంగుడు ఓదెల నరేష్.

## ముద్దసాని మహేష్ కుటుంబానికి సిఐఎస్ఎఫ్ జవాన్ ల అండ



**లక్షెట్టిపేట ,డిసెంబర్ 22 (మన వార్త రిపోర్టర్ మధు చారి)**తమతో పాటే జవాన్ గా పని చేస్తూ ఆకస్మికంగా మృతి చెందిన తోటి జవాన్ కుటుంబానికి అండగా నిలిచారు జవాన్లు వివరాలు ఇలా ఉన్నాయి. కొర్విచెల్మ గ్రామం,దండేపల్లి మండలానికి చెందిన ముద్దసాని మహేష్,2014 నుంచి సిఐఎస్ఎఫ్ లో సేవలు అందిస్తున్నారు ప్రస్తుతం ఐ ఎస్ పి,యూనిట్ నాసిక్ మహారాష్ట్ర లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈనెల 10వ తేదీన డ్యూటీ నిర్వహణలో గుండెపోటు రావడంతో ఆకస్మికంగా మృతి చెందాడు. జవాన్ ముద్దసాని మహేష్ కి భార్య ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు.. విషయం తెలుసుకున్న సిఐఎస్ఎఫ్ తెలుగు జవాన్లు అక్షరాలా ఒక్క లక్ష పదమూడు వందల తోబ్బై రూపాయలు (10,1390) సేకరించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ మొత్తాన్ని దండేపల్లి ఎస్సై ఉదయ్ కిరణ్ మరియు పోలీస్ సిబ్బంది చేతుల మీదుగా జవాన్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. జవాన్ కుటుంబానికి అండగా నిలిచిన తోటి జవాన్ లు పి రాజేష్,డి హరీష్,పి శ్రీనివాస్. కొర్విచెల్మ గ్రామ పెద్దలు ముద్దసాని వేణు, ముద్దసాని మౌళి సార్,ముత్తే వెంకటేష్,పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి మిత్రుల చేయూత



**–పోటో రైట్ ఆఫ్ 01 ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం..**

**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, డిసెంబర్ 22, మనవార్త.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన సుక్క నర్సమ్మ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుమార్తె సుక్క అరుణ తో చదువుకున్న (2004-05) పదవ తరగతి విద్యార్థులు అందరూ కలిసి సుక్క అరుణకి 28000 రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము వెంకటేష్,వనగంటి ఎంపాల జాన్ రెడ్డి వెంకట్,బంధారపు రవి,కందుల చక్రపాణి, గాడిపల్లి సురేష్,నరేందర్ రెడ్డి,గులాం హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## యేసు బోధనలు మానవాళికి మార్గదర్శకం





**–ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో మానకొండూర్ ఎమ్మెల్యే: డాక్టర్ కవ్వంపల్లి..**

**శంకరపట్నం:డిసెంబర్ 22(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

యేసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని అరుంధతీ ఫంక్షన్ హాల్ లో క్యాంపు కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకలకు ఆయన అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు, అశాంతికి సుక్రీస్తు పరిష్కర మార్గం చూపించారన్నారు. సమానత్వం,శాంతి స్థాపన కోసం ఏసుక్రీస్తు జీవితాంతం కృషి చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏసుక్రీస్తు మానవాళికి ఇచ్చిన అద్భుత సందేశాలను మననం చేసుకుంటూ ముందుకు సాగడమే క్రిస్మస్ పండుగ పరమార్థమని ఆయన పేర్కొన్నారు. క్రీస్తు దృక్కోణంలో మనిషిని చంపే మతాలు మనకొద్దని, మార్గం చూపే మతాలే కావాలన్నారు. క్రీస్తు బోధనలను విశ్వవ్యాప్తం చేస్తూ మంచికి బాటలు వేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతకు ముందుకు ఆయన క్రైస్తవ మత పెద్దలతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ.. అన్ని మతాల పండుగల మాదిరిగానే క్రిస్మస్ (ముందస్తు) వేడుకలను కూడా ఘనంగా క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం ద్వారా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంచి సంప్రదాయానికి నాంది పలికారని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు.

## మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య కు ఎమ్మెల్సీ బల్మూరి పరామర్శ

**జమ్మికుంట, డిసెంబర్ 22( మన వార్త ప్రతినిధి):**



జమ్మికుంట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య సోదరుడు బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు . ఆదివారం మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి రాము, పొనగంటి సారంగం, బిట్ల కళావతి మోహన్, మాజీ జెడ్పిటిసి అరకాల వీరేశలింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య , కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు నాయకులు కామిశెట్టి మల్లయ్య, పొనగంటి అంజయ్య, పొనగంటి రవీందర్, చందుపట్ల కృష్ణారెడ్డి, పొనగంటి కొమరయ్య ,బల్మూరి మాధవరావు, జెమిని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో కాలభైరవాష్టమి పూజలు..



**వేములవాడ, డిసెంబర్ 22 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం కాలభైరవాష్టమి సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు అప్పాల బీమా శంకర్ శర్మ ఆధ్వర్యంలో ప్రదోష పూజ అనంతరం దేవాలయ ఆవరణలోని కాలభైరవునికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అష్టమి రోజున కాలభైరవునికి పూజలు చేస్తే అన్ని మంచి శకునాలే జరుగుతాయని అర్చకులు వివరించారు.

## మంచిర్యాల జిల్లాలో ఘనంగా కాక వర్ధంతి వేడుకలు...



**–పేదలకు అన్నదానం దుప్పట్ల పంపిణీ..**

**–కాక కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కు అందరికీ ఆదర్శం...**

**మంచిర్యాల్ డిసెంబర్ 22 ( మన వార్త ప్రతినిధి)**

మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కురవద్రుడు మాజీ కేంద్రమంత్రి దివంగత కాకాజీ వెంకటస్వామి వర్ధంతి వేడుకలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు ముందుగా కాక చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మందమర్రిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్లు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కు కాకా వెంకటస్వామిని తెలిపారు. అంబేద్కర్ నెహ్రూ ఇంద్ర గాంధీ లాంటి మహానేతలతో పనిచేసిన గొప్ప రాజకీయ అనుభవశాలి అని పేర్కొన్నారు. ఆరు దశాబ్దాలకు పైగా రాజకీయాలలో మార్చలేని నాయకుడిగా కొనసాగారని పేర్కొన్నారు. దేశ అభ్యున్నతితోపాటు ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పార్టీ అభివృద్ధి కోసం నిత్య కార్యకర్తల పని చేశాడని తెలిపారు అందుకే కాక అందరికీ ఆదర్శప్రాయుడుగా నిలిచాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద తిరుమల రాయబారక్ కిరణ్ నెరవేట్ల శ్రీనివాస్ గడ్డం రాజిని తదితరులు పాల్గొన్నారు.



స్థానిక ఇందు గాడిన వార్త అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు సీనియర్ నాయకులు బండి సదానందం ఆధ్వర్యంలో కాకా పదవ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కాక చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా నిబద్ధతతో పనిచేసిన మహానాయకుడు కాకాని కొనియాడారు. ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా ఆయన తనయులు చెన్నూరు ఎమ్మెల్యే స్వామి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోదు పెద్దపల్లి ఎంపీ కాక మనవడు వంశీకృష్ణ లు నిరంతరం ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు కాక చూపిన మార్గంలోనే పయనిస్తున్నారని తెలిపారు కాకా లాంటి మహనీయుడు అరుదు అని తెలిపారు ఆయన ఆశ సాధన లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసిన నాయకుడని తెలిపారు. బ్రతికున్నంత కాలం దేశ ప్రగతి తో పాటు ప్రజల సంక్షేమం పార్టీ అభివృద్ధికి పాటుపడ్డాడని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా వివేక్ వెంకటస్వామి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోదు నాతోపాటు పెద్దపెల్లి ఎంపీ కాక మనవడు గడ్డ వంశీకృష్ణ లు ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సర్వ శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..




**–కనీన వేతనం ,ఉద్యోగ భద్రత కల్పించాలి...**

**–ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్...**

**జమ్మికుంట, డిసెంబర్ 22( మన వార్త ప్రతినిధి):**

సర్వ శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని,కనీస వేతనం ,ఉద్యోగ భద్రత కల్పించాలని పిడీ ఎస్ యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి ఐక్యత ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న వేలాదిమంది ఉద్యోగులు సమ్మె బాట పట్టారని అన్నారు. ఎస్ ఎస్ ఏ లో పనిచేస్తున్న పది విభాగాలకు చెందిన ఉద్యోగులకు న్యాయంగా వారికి రావలసిన సౌకర్యాల కోసం ఏండ్లుగా ఉద్యమాలు చేస్తూ నేడు సమ్మెలో ఉన్నారు. ఈ సమస్యను పరిష్కరించవలసిన ప్రభుత్వం స్పందించకుండా కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉద్యోగుల ధర్నా చేసినప్పుడు వారి దగ్గరికి వచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఆనాటి పీసీసీ అధ్యక్షులు హోదాలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వివిధ వేదికల్లో బట్టి విక్రమార్క సహా అనేకమంది కాంగ్రెస్ పెద్దలు సైతం ఉద్యోగులకు హామీ ఇచ్చారని అన్నారు. కనీస వేతనం, ఉద్యోగ భద్రత, మహిళా ఉద్యోగులకు సాధారణంగా ఉన్న సేవలను వీరు ఉపయోగించుకునే పరిస్థితి లేదు సాధారణ సెలవులు, ప్రసూతి సెలవులు కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ లాంటివి లేనే లేవు, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా, న్యాయబద్ధంగా రావలసిన రక్షణ పథకాలకు కూడా రావడం లేదు. మన పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ లో బేసిక్ పే చెల్లిస్తున్నారు. కానీ, తెలంగాణ రాష్ట్రంలో కనీస వేతనం కూడా దక్కడం లేదు వీరి సమస్యలు పరిష్కారం కావాలంటే (సర్వ శిక్ష అభియాన్) విద్యా శాఖలో విలీనం చేయాలని అందరిని రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం, బేసిక్ పే నిర్ణయించాలని, ఈఎస్ఐ పిఎఫ్ వైద్య తదితర సమస్యల పరిష్కార చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమస్యను పరిష్కరించి విద్యార్థులకు విద్యను దూరం చేయకుండా విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డీ ఎస్ యు నాయకులు రామ్ చరణ్, నార్ల ఆకాష్, నార్ల శ్రీజస్, సన్నీ, విద్యార్థిని తల్లిదండ్రులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఉత్సవాలకు రండి భద్రాద్రి జిల్లా కలెక్టర్ కు ఆహ్వాన పత్రిక అందించిన సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో రమాదేవి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 22 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 9,10 తేదీల్లో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈఓ రమాదేవి ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ను ఐడీఓసీ కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు ఆహ్వాన పత్రిక అందించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భద్రాచలం ఆలయ ఈఓను ముక్కోటి ఉత్సవాల సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. భక్తులకు తాగునీరు, వసతి, వైద్య, భద్రత సదుపాయాలు వంటివి అందుబాటులో ఉంచాలని చెప్పారు. ముక్కోటి వేడుకల ఏర్పాట్లు భక్తులు మెచ్చేలా ఉండాలన్నారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ బల్మూరి



**జమ్మికుంట, డిసెంబర్ 22( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట సీనియర్ జర్నలిస్ట్ ఎండి నసీరుద్దీన్ కుమారుడి వివాహం జరగగా ఆదివారం జమ్మికుంట లోని ఆయన నివాసంలో నూతన వధూవరులను ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఎండి సలీం, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మాధవరావు, సుంకరి రమేష్ పర్లపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి హై స్కూల్ మ్యాస్ ఒలింపియాడ్ టెస్ట్ లో

### మూడు ర్యాంక్ సాధించిన జగిత్యాల జిల్లా విద్యార్థిని బీరెల్లి హాసిని




**జగిత్యాల జిల్లా డిసెంబర్ 22 ( మన వార్త ప్రతినిధి సాకేత)**
జగిత్యాల జిల్లా పట్టణానికి చెందిన బీరెల్లి హాసిని జ్యోతి హై స్కూల్ జ్యోతి మ్యాస్ ఒలంపియాడ్ టెస్ట్ లో మూడు ర్యాంకు సాధించినందుకు జ్యోతి హై స్కూల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులచే బీరెల్లి హాసినికి మెమంటో మరియు నగదు బహుమతి ఇవ్వడం జరిగింది. తమ కూతురుకు మూడు ర్యాంకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని పేరెంట్స్ తెలియజేశారు.

## రామ్ చరణ్, బాలయ్య, వెంకటేష్

## ముగ్గురిలో గెలిచేది ఎవరు..!




తెలుగు సినిమా ఇండస్ట్రీలో చాలామంది హీరోలు వాళ్ళకంటూ ఒక స్పెషల్ ఐడెంటిటిని క్రియేట్ చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇక ఏది ఏమైనా కూడా తనదైన రీతిలో సత్తా చాటుకుంటూ స్టార్ డమ్ ని సంపాదించుకుంటూ ముందుకు సాగుతున్న మన హీరోలు వాళ్ళకంటూ ఒక స్పెషల్ ఐడెంటిటీ ని సంపాదించుకునే ప్రయత్నం చేస్తున్నారు.మరి ఏది ఏమైనా కూడా తమదైన రీతిలో సత్తా చాటుకుంటారా లేదా అనేది కూడా తెలియాల్సిన అవసరమైతే ఉంది. ప్రస్తుతం సంక్రాంతి బరిలో రామ్ చరణ్, వెంకటేష్ , బాలయ్య ముగ్గురు నిలుస్తూ ఉండడం విశేషం...ఈ ముగ్గురు కూడా వాళ్ళ వాళ్ళ సినిమాలతో సూపర్ సక్సెస్ లను సాధించి వాళ్ళకంటూ ఒక స్పెషల్ ఐడెంటిటిని క్రియేట్ చేసుకోవాలనే ప్రయత్నంలో ఉన్నారు. మరి వీళ్ళలో ఎవరు విజయం సాధిస్తారు.తద్వారా ఎవరి సినిమా భారీ సక్సెస్ గా నిలుస్తోంది అనేది తెలియాల్సి ఉంది. ఇక రామ్ చరణ్ చేసిన గేమ్ చేంజర్ సినిమా పాన్ ఇండియా సినిమాగా రిలీజ్ అవుతున్నప్పటికి బాలయ్య 'డాకు మహారాజు' , వెంకటేష్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలు తెలుగులోనే రిలీజ్ అవుతుండడం విశేషం...మరి ఏది ఏమైనా కూడా ఈ సినిమాలతో ఎవరు సూపర్ సక్సెస్ లను సాధిస్తే వాళ్ళు సంక్రాంతి విన్నర్ గా నిలుస్తారు.లేకపోతే మాత్రం ఇండస్ట్రీలోనే కాదు హీరోల ఇమేజ్ పరంగా చూసుకున్న, మార్కెట్ పరంగా చూసుకున్న భారీగా వెనుకబడిపోయే ప్రమాదం అయితే ఉందనే చెప్పాలి... ఇక ఏది ఏమైనా కూడా తమదైన రీతిలో సత్తా చాటుకునే కెపాసిటీ ఉన్న స్టార్ హీరోలందరూ వాళ్లకంటూ ఒక ప్రత్యేకమైన ఇమేజ్ ను సంపాదించుకోవాల్సిన అవసరమైతే ఉంది...ఇక ఏది ఏమైనా కూడా వాళ్ళ కంటూ ఒక స్పెషల్ ఐడెంటిటిని క్రియేట్ చేసుకోవాల్సిన అవసరం అయితే ఉంది.

## అక్రమ నిర్మాణాలకు విద్యుత్ మీటర్ మంజూరు చేసిన విద్యుత్ అధికారులు..



**కరీంనగర్, డిసెంబర్22( మన వార్త ప్రతినిధి):**
రెవెన్యూ అధికారులు మరియు మున్సిపాలిటీ అధికారులు సమగ్ర విచారణ చేసి అక్రమ నిర్మాణం తొలగించాలని భూ యజమాని కోరారు.కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కొత్తపల్లి గ్రామంలో గొట్టె.ప్రేమావతి అనే మహిళకు సర్వే నంబర్ 467 లో రెండు గంటల భూమి కలదు.ఈ భూమికి సంబంధించి అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నాయి.అయితే ఈ భూమిపై కన్నేసిన కొంత మంది వ్యక్తులు భూ యజమాని లేని సమయంలో ఆ స్థలంలో ఒక రేకుల షెడ్డు అర్ధరాత్రి పూట నిర్మాణం చేశారు. ఈ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు కానీ పత్రాలు కానీ లేవు, విషయం తెలుసుకున్న భూ యజమాని వారికి సంబంధించిన భూమి ఇతర వ్యక్తులకు అన్యాక్రాంతం అయిందని తమకు న్యాయం చేయాలని కోరుతూ సంబంధిత పోలీసు స్టేషన్లో, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగినది.కానీ ఎలాంటి న్యాయం జరగకపోవడంతో ఉన్నత న్యాయస్థానం అయిన తెలంగాణ హైకోర్టును ఆశ్రయించడం జరిగినది, దీనిపై విచారించిన న్యాయస్థానం భూ యజమానికి స్టే ఆర్డర్ ఇవ్వడం జరిగినది. ఇది ఇలా ఉండగా విద్యుత్ శాఖ అధికారులు అక్రమ నిర్మాణ షెడ్డు కు విద్యుత్ మీటర్ బిగించడం జరిగినది, ఆక్రమణదారులు వేరే ఇంటి నంబరను క్రోడీకరిస్తూ విద్యుత్ కనెక్షన్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తు ఆధారంగా విద్యుత్ అధికారులు కనెక్షన్ జారీ చేయడం జరిగినది. దీనిపైన మండల రెవెన్యూ అధికారులు మరియు మున్సిపాలిటీ అధికారులు సమగ్ర విచారణ చేసి అక్రమ నిర్మాణన్ని తొలగించాలని భూ యజమాని కోరారు.

## మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి చింత సత్తి ఆధ్వర్యంలో పివి రావు గడ్డం వెంకట్ స్వామి వర్ధంతి



నాగర్ కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి చింతసత్తి ఆధ్వర్యంలోమాన్యశ్రీ పి.వి రావు వర్ధంతి గడ్డం వెంకట్ స్వామి (కాక) వర్ధంతిమాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పివి రావు రాజ్యాంగ వ్యతిరేకఅయినటువంటి ఎస్సీ వర్గీకరణ భూతాన్ని 2004లో సుప్రీంకోర్టు ద్వారా చెల్లదు అని తీర్పు తెచ్చిన దళిత మహా నాయకుడు పి వి రావు.గడ్డం వెంకట్ స్వామి సేవలు దళిత జాతికి మరువలేనివి దళితుల ఐక్యత కోసం అహర్నిశలు శ్రమించిన కాక వెంకట్ స్వామి వర్ధంతి కార్యక్రమం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించిన మాల మహానాడు నాయకులు జిల్లా అధికార ప్రతినిధి సామా మహేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూన నిరంజన్ తైలి శ్రీనివాస్ నాయిని వెంకటయ్య పెరుమాండ్ల ఆంజనేయులు కళాకారుడు రామచందర్ అశోక్ మద్దెల చంటి చెన్నయ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# సలార్ 2: కెరియర్ లోనే బెస్ట్ ఇస్తా..

## ఊహకు మించి అంటూ ప్రశాంత్ నీల్ కామెంట్స్..!



యాక్షన్ సన్నివేశాలతో బ్లాక్ బాస్టర్ విజయాన్ని అందుకున్న ఈ ఏడాది చిత్రాలలో సలార్ సినిమా కూడా ఒకటి.. డైరెక్టర్ప్రశాంత్ నిల్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలకమైన పాత్రలో నటించగా..శ్రియా రెడ్డి, జగపతిబాబు,ఝాన్సీ తదితర నటీనటులు సైతం ఇందులో నటించారు. ఈ సినిమాని టైటిల్ ని సలార్ పార్ట్ -1 సిజ్ ఫైర్ తో రిలీజ్ చేశారు. ఈ సినిమా తిరుగులేని విజయాన్ని అందుకుంది. ఎన్నో ఊహ కందని మలుపులు తిరుగుతూ చివరిలో సలార్ పార్ట్ 2 శౌర్యంగా పర్వం అంటు ట్విస్ట్ ఇచ్చారు చిత్ర బృంద.అయితే రెండవ భాగానికి సంబంధించి త్వరలోనే షూటింగ్ కూడా మొదలు కాబోతోందట. హెూమ్ భలే ఫిలిమ్స్ బ్యానర్ పైన ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రభాస్ టైటిల్ పాత్రలో నటించిన ఈ చిత్రంలో శృతిహాసన్ప్రభాస్ కి జోడిగా నటించింది. సలార్ సినిమా విడుదలై ఈరోజుకి ఏడాది పూర్తి కావడం చేత డైరెక్టర్ప్రశాంత్ నిల్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ పలు విషయాలను తెలియజేశారు.. సలార్ ఫలితంతో తాను సంతోషంగా లేనని ఎందుకంటే ఫస్ట్ పార్ట్ కోసం ఎంతో కష్టపడ్డాను కానీ ఎక్కడో కేజీఎఫ్-2 చిత్రానికి సంబంధించి ఛాయలు కనిపించాయని తెలిపారు.కానీ సలార్-2 సినిమాను మాత్రం తన కెరీర్ లోనే ఒక బెస్ట్ మూవీ గా తీయబోతున్నానంటూ తెలిపారు. తాను ఇందులో పెట్టిన రచన బహుశా తన కెరీర్లు ఇప్పటి వరకు రచించిన రచనల్లో చాలా స్పెషల్ గా ఉంటుందని తెలిపారు.. ప్రేక్షకులు ఊహించని దానికంటే ఎక్కువగానే ఉంటుంది అంటూ తెలిపారు ప్రశాంత్ నిల్. ప్రశాంత్ నీల్ చేసినటువంటి కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతూ ఉండడంతో అభిమానులు ఫుల్ ఖుషిఅవుతున్నారు.. మరి మొత్తానికి ఈ సినిమాకు కోసం ఫ్యాన్స్ ఎగ్జైటింగ్ గా ఎదురు చూస్తున్నారు.